

2 లో..

పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి

## ఉమ్రి(కె) గ్రామాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్

సా॥ 06 : 36

సహర్

ఉ॥ 04 : 29




# ఆదిలాబాద్ వార్త



ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్, నిర్మల్,

గురువారం 20, ఏప్రిల్ 2023 8 పేజీలు




వివరాలు 2 లో..

# ప్రారంభం కానున్న కొనుగోలు కేంద్రాలు



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

యాసంగి వరిపంట చేతికందింది. రైతులు వరి కోతలు ప్రారంభించారు. ఈ నేపథ్యంలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా వరిధాన్యాం కొనుగోళ్ళు వేగవంతం చేయాలని, వరిధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద మౌళిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అధికారులను ఆదే శించారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు 2 లక్షల 28వేల మెట్రిక్ టన్నుల వరిధాన్యం వస్తుందని అధికారులు అంచనా వేశారు.

- చేతికందిన వరిపంట
- జిల్లా వ్యాప్తంగా 2లక్షల 28వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం సేకరణకు సన్నాహం...
- ప్రభుత్వ మద్దతు ధర గ్రేడ్ -ఏ రకానికి 2వేల 60, సాధారణ రకానికి 2 వేల 40
- జిల్లా అధికారులను అప్రమత్తం చేసిన కలెక్టర్ బదావత్ సంతోష్

2 లో..

# పోషక ఆహారాన్ని.... సక్రమంగా అందించాలి



\- జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి

ముధోల్, ప్రభాతవార్త :

చిన్నారులు, గర్భిణీలకు, బాలింతలకు పోషకాహారాన్ని సక్రమంగా అందించాలని జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి అన్నారు. బుధవారం రోజు ముధోల్ మండల కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రాజెక్టు సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణను పకడ్బందీగా చర్యలు చేపట్టాలన్నారు. సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. అంగన్‌వాడీల్లో కిచెన్ గార్డెన్లు ఏర్పాటుచేయడం వల్ల చిన్నారుల్లో సృజనాత్మకతను పెంపొందించే అవకాశం ఉంటుందన్నారు. పోషకాహార లోపం నివారణ కొరకు ప్రత్యేకంగా పోషకాహారం అందించడం జరుగుతుందని వివరించారు.

2 లో..

# ప్రణాళికబద్ధంగా ప్రగతి నివేదికలు రూపొందించాలి



-జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

ప్రణాళికబద్ధంగా అసెంబ్లి నియోజకవర్గాల వారిగా ప్రగతి నివేదికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) డి. మధుసూదన్ నాయక్, ముఖ్య ప్రణాళిక అధికారి జి.సత్యంతో కలిసి జిల్లా అధికారులు, మున్సిపల్ కమీషనర్లతో నివేదిక రూపకల్పనపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అసెంబ్లి నియోజకవర్గాల వారీగా పూర్తి స్థాయిలో ప్రగతి నివేదికలు రూపొందించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక బోర్డు ఆదేశాల మేరకు 2014-15 నుండి 2022-23 వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు పర్చడం ద్వారా ప్రతి అసెంబ్లి నియోజకవర్గ పరిధిలో సాధించిన ప్రగతిని తెలియజేసేందుకు నివేదికను తయారు చేయడం జరుగుతుందని తెలిపారు.

2 లో..

# ఒక్కరూపాయి కూడా తెలంగాణకు ఇచ్చింది లేదు



- సొంత నిధులతోనే రాష్ట్రాభివృద్ధి
- బీఆర్ఎస్‌కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు
- మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇచ్చించి లేదని, తెలంగాణ రాష్ట్రంపై కేంద్ర బీజేపీ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుందని రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు.

# ప్రారంభం కానున్న కొనుగోలు కేంద్రాలు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటిపేజి తరువాయి :** ఇందులో మంచిర్యాల నియోజకవర్గ పరిధిలో 97వేల 834 మెట్రిక్ టన్నులు, చెన్నూర్ నియోజకవర్గం పరిధిలో 80వేల 528 మెట్రిక్ టన్నులు, బెల్లంపల్లి నియోజకవర్గంలో 27వేల 325 మెట్రిక్ టన్నులు, ఖానాపూర్ నియోజకవర్గంలోని జన్నారం మండలం నుండి 22 వేల 975 మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉంది. ప్రభుత్వ మద్దతు ధర గ్రేడ్-ఏ రకానికి 2వేల 60 రూపాయలు, సాధారణ రకానికి 2 వేల 40 రూపాయాలుగా నిర్ణయించిన ప్రభుత్వం జిల్లాలో ఉన్న అన్ని మండలాల పరిధిలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాట్లు చేయనున్నారు.

**-రెవెన్యూ, పోలీసు, వ్యవసాయ శాఖల సిబ్బంది సమన్వయం...**

జిల్లాలో 34 రా రైస్ మిల్లులు 66వేల 500 మెట్రిక్ టన్నులు, 21 బాయిల్డ్ రైస్ మిల్లులు లక్షా 24 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగి ఉన్నాయి. రైస్ మిల్లర్లకు సామర్థ్యానికి అనుగుణంగా అధికారులు లక్ష్యాన్ని నిర్ధేశించారు. వరి ధాన్యం కొనుగోలు కొరకు జిల్లా గ్రామీణాభివృద్ధి



శాఖ ద్వారా 54, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా 119, డి.సి.ఎం.ఎస్ ద్వారా 71 మొత్తంగా 244 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. అదేవిధంగా వేయి 778 టార్పాలిన్లు, 294 వేయింగ్ స్కేల్స్, 229 మాయిశ్చర్ మీటర్లు, 94 క్లీనర్లు అందుబాటులో ఉన్నాయని అధికారులు తెలిపారు. 57 లక్షల 16 వేల గన్నీ సంచులు అవసరం కాగా 18 లక్షల 8వేల గన్నీ అందుబాటులో ఉన్నాయని, గన్నీ సంచుల సరఫరా దారుల ద్వారా 20లక్షల గన్నీ సంచులు తీసుకోవడం



జరిగిందని వారు పేర్కొన్నారు. మిగిలిన 19 లక్షల 8వేల గన్నీ సంచులు సమకూర్చేందుకు చర్యలు చేపట్ట నున్నట్లు సమా చారం. అదే విధంగా రెవెన్యూ, పోలీసు, వ్యవసాయ శాఖల సిబ్బంది సమన్వయంతో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి ఇతర రాష్ట్రాల నుండి ధాన్యం తరలింపును నియంత్రిస్తూ 24/7 ఎల్లవేళలా పర్యవేక్షిస్తారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు వేసవి కాలం దృష్ట్యా త్రాగునీరు, నీడ ఇతర మౌళిక సదుపాయాలు కల్పించడంతో పాటు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పరడకండా పూర్తి స్థాయిలో చర్యలు చేపడతారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చే రైతులు తాలు, మట్టిగడ్డలు లేకుండా నిబంధనల ప్రకారం వరిధాన్యాన్ని తరలించే విధంగా వ్యవసాయ, విస్తరణా ధికారులకు రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

# ఒక్కరూపాయి కూడా తెలంగాణకు ఇచ్చింది లేదు

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :

**మొదటిపేజి తరువాయి :** బుధవారం రోజు నిర్మల్ పురపాలక సంఘ సర్వసభ్య సమావేశంలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి హాజరై మాట్లాడారు. త్వరలోనే సీఎం కేసీఆర్ నిర్మల్ జిల్లా కేంద్రానికి రానున్నారని, నిర్మల్ మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.100 కోట్ల నిధులు కేటాయించాలని సీఎంకు



విన్నవిస్తామని తెలిపారు. ప్రతీ వార్డుకు నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపడుతామని అన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలోనఇ బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మాత్రం ప్రభు త్వాలను కూలగొడుతూ ముఖ్య మంత్రులను మారు స్తుందని, మహా రాష్ట్రలో జరుగు తున్న పరిణామాలను మంత్రి వివ రించారు. ఇక తెలంగాణపై కేంద్రం సవితి తల్లి ప్రేమ చూపిస్తుందని అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలకు పెద్ద మొత్తంలో నిధులు కేటాయిస్తూ తెలంగాణకు మాత్రం ఒక్క రూపాయి కూడా ఇవ్వడం లేదని, బీజేపీ కేంద్ర ప్రభుత్వ తీరును తప్పుబట్టారు. రాష్ట్ర నిధులతో అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని అన్నారు. పార్టీలు శాశ్వతం కాదని, ప్రజలే



అంతిమ నిర్ణేతలని వ్యాఖ్యానించారు. మరోవైపు వచ్చే ఎన్నికల్లో రాజకీయ లబ్ధికోసం చించోలి(బి) సమీపంలో వొకేషనల్ సెంటర్ ఏర్పాటుపై బీజేపీ నేతలు నానా రాద్ధాంతం చేస్తున్నారని తెలిపారు. ఈద్గాతో పాటు అక్కడ వొకేషన్ సెంటర్ ఏర్పాటుచేస్తామని ఆయన అన్నారు. గతంలో ఆలయాల నిర్మాణాలకు కూడా స్థలాన్ని కేటాయించామని ఈ సందర్భంగా తెలిపారు.

### ఉమ్రి(కె) గ్రామాన్ని సందర్శించిన

## జిల్లా కలెక్టర్

ముధోల్, ప్రభాతవార్త :



**మొదటిపేజి తరువాయి :** తానూర్ మండలంలోని ఉమ్రీ(కె) గ్రామాన్ని బుధవారం రోజు జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి సందర్శించారు. ఇటీవల రాష్ట్రస్థాయిలో పల్లె ప్రకృతివనం ప్రథమ స్థానంలో నిలిచి వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్న విషయం తెలిసిందే. కాగా జిల్లా కలెక్టర్ గ్రామంలోని పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించి, అందులోని మొక్కలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామ సర్పంచ్ రత్నమాల మారుతి పటేల్‌ను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటరమణ, ఎంపిడివో శ్రీనివాస్‌రావు, ఎంపివో మోహన్ సింగ్, ఆత్మ చైర్మెన్ పోతారెడ్డి, ఏపిఓ గంగాధర్, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు విఠల్, ఎస్సై విక్రమ్, మాజీ ఎంపిపి రాజన్న, కార్యదర్శి వినయ్‌కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

### రంజాన్ తోఫా అందజేసిన

## మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్

జగిత్యాల,ప్రభాతవార్త :




ముస్లీం సోదరులు ఎంతో పవిత్రంగా జరుపుకొనే రంజాన్‌కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ ప్రజలకు ఏర్పాటు చేసిన రంజాన్ తోఫా దుస్తులు కౌసర్ మజీద్ జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ఆదేశానుసారం అందజేసిన బల్దియా చైర్మన్ గోలి శ్రీనివాస్.చైర్మన్ మాట్లాడుతూ జగిత్యాల ప్రతి ఒక్కరూ ధనిక పేద తేడా లేకుండా పండుగను సుఖసంతోషాలతో జరుపుకోవాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి కెసిఆర్ రంజాన్ తోఫా పంపిణీ చేస్తున్నారని తెలిపారు.రంజాన్ పురస్కరించుకొని అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ క్యాదసు నవీన్,సదర్ రాజ్ మహమ్మద్,మైనార్టీ నాయకులు ఖలీల్ భాయి,మహమ్మద్ మోయిజ్,బబుద్దిన్ అమీర్ తదితరులు పాల్గొన్నారు.

## పోషక ఆహారాన్ని సక్రమంగా అందించాలి

ముధోల్, ప్రభాతవార్త :

**మొదటిపేజి తరువాయి :** ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించడం వల్ల చిరుధాన్యాలు, అంబలి రాగి జావా, వంటి పోషక విలువలు కలిగిన వాటిపై



అవగాహన కల్పించవచ్చని అన్నారు. గర్భిణీలు, బాలింతల్లో రక్తహీనత విటమిన్ డి తో పాటు పోషకాహార లోప నివారణకు అంగన్‌వాడీల్లో పోషకాహారం అందించడం జరుగుతుందని వివరించారు. అనంతరం కలెక్టర్ కస్తూర్బా పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజనం పరిశీలించారు. నాణ్యమైన భోజనం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డివో విజయలక్ష్మి, తహసిల్దార్ తుకారాం, సిడిపివో శ్రీమతి, డిపిఆర్‌వో తిరుమల, స్థానిక సర్పంచ్ రాజేంధర్, ఎంపిడివో సురేష్ బాబు, అధికారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రణాళికబద్ధంగా ప్రగతి

## నివేదికలు రూపొందించాలి

**-జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

**మొదటిపేజి తరువాయి :** జిల్లాలోని మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లి నియోజకవర్గాలలో వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అమలుపరిచిన అభివృద్ధి సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు వివరాలను ఆయా శాఖల అధికారులు పూర్తి స్థాయిలో నివేదికలను రూపొం దించాలని, కార్యక్రమాల సంబంధిత చిత్రాలను జోడించి అర్థవంతగా, ఆకర్షణీయంగా యుద్ధ ప్రాతిపదికన వారం రోజులలోగా నివేదికలు తయారుచేసి ముఖ్య ప్రణాళిక అధికారికి అందించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. పవర్ పాయింట్





ప్రజెంటేషన్ ద్వారా నివేదికల రూపకల్పనపై అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారులు, అన్ని శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రోడ్లపైనే అక్రమ నిర్మాణాలుపై స్పందన

### జగిత్యాల మున్సిపల్ కమిషనర్‌ను బదిలీ

### చేయాలిజిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల మున్సిపల్ కమిషనర్‌ను బదిలీ చేయాలని 47వ వార్డుకు చెందిన కోటగిరి మోహన్ అనే వ్యక్తి జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష ఫిర్యాదు చేశాడు.ఈ సందర్భంగా కోటగిరి మోహన్ మాట్లాడుతూ వార్త దినపత్రికలో ఈనెల 18న రోడ్డపైనే అక్రమ నిర్మాణాలు అనే స్టోరీ రావడం జరిగిందని ఇంకా జగిత్యాల మున్సిపల్‌కి ఏదన్న పిర్యాదు చేస్తే దానిని స్పందించడం లేదు.చిన్న చిన్న సమస్యలు కూడా మీ దృష్టికి తీసుకొని రావడం జరుగుతుంది.జగిత్యాలలో మోరీలు శుభ్రం చేయమని నిన్న ఒక వార్డు కౌన్సిలర్ పిర్యాదు చేయడం జరిగింది. ఏమన్నా అడిగితే మున్సిపల్ కమీషనర్ నాకు లక్ష పనులు ఉంటాయి అని సమాధానం ఇస్తున్నారని కలెక్టర్ చెపితే నేను పని చేయడానికి నాకు 50 చేతులు 50 కాళ్లు లేవని సమాధానం ఇచ్చాడని,కావున మున్సిపల్ కమీషనర్‌ను వెంటనే బదిలీ చేయాలని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.

# వేలాడే విద్యుత్ తీగలు తగిలి పశువులు మృతి

__భైంసారూరల్, ప్రభాతవార్త :__

గడ్డెన్న ప్రాజెక్టు వరదనీటిలో కోల్పోయిన వ్యవసాయ భూమి మైదానంలో పశువులు మేస్తుండగా వేలాడే విద్యుత్ తీగలు తగిలి నాలుగు పశువులు మృతిచెందిన ఘటన నిర్మల్ జిల్లా భైంసా మండలం మిర్జాపూర్ గ్రామంలో జరిగింది. పశువుల కాపాలాదారుడు వెంటనే యజమానికి సమాచారం అందించగా



విద్యుత్‌శాఖ సిబ్బంది లైన్‌మెన్ సంఘటన స్థలానికి వచ్చి విద్యుత్ సరఫరా నిలిపి వేశారు. ఒక్క ఆవు ఖరీదు దాదాపు 40 వేల నుంచి 50 వేల విలువ ఉంటుందని దిగంబర్ పాటిల్, మరోతి పాటిల్ వెల్లడించారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతోనే పశువులు మృతిచెందాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నుంచి ఆర్థికసాయం అందించాలని రైతు వేడుకుంటున్నాడు.

# ఉపాధి పనులను పకడ్బందీగా చేపట్టండి

**- డిఆర్‌డివో విజయలక్ష్మి**

__ముధోల్, ప్రభాతవార్త :__

జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పనులను పకడ్బందీగా చేపట్టాలని నిర్మల్ డిఆర్‌డివో విజయలక్ష్మి అన్నారు. బుధవారం ముధోల్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బందికి ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఉపాధి



కూలీలకు పనులు కల్పించాలని సూచించారు. పని జరిగే చోట తాగునీళ్ల, ప్రథమ చికిత్స పెట్టెను అందుబాటులో ఉంచాలని వెల్లడించారు. ఎండలు పెరిగిపోవడం వల్ల ఉపాధి పనులను ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు కొనసాగించాలని ఆదేశించారు. కూలీలకు ఇబ్బంది లేకుండా పనులు చేపట్టాలని పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లకు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సురేష్‌బాబు, ఎపిఒ శిరీష, తదితరులు పాల్గొన్నారు.

# అన్నిదానాల కన్న రక్తదానం గొప్పది

**- డాక్టర్ వేణుగోపాలకృష్ణ**

__నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :__

కనకాపూర్ గ్రామానికి చెందిన నయనం రాజేశ్వర్ 70 సంవత్సరాల వృద్ధుడు అనారోగ్యంతో నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చేరాడు. రక్తం తక్కువగా ఉందని తప్పనిసరిగా తెచ్చుకోవాలని వైద్యులు సూచించగా సదరం కంప్యూటర్ ఆపరేటర్ జాప ప్రదీప్ బ్రహ్మపురి కాలనీ నిర్మల్ కు చెందిన ఆయనకు సెక్యూరిటీ



గార్డ్స్ సుధాకర్, శ్రీకాంత్, దరువు భోజన్న వారి పరిస్థితిని వివరించగానే మానవతా దృక్పథంతో తానే రక్తదానం చేయడానికి ముందుకు వచ్చారు. ఎవరూ లేని వారికి దిక్కుతోచని స్థితిలో రక్తదానం చేసిన జాప ప్రదీప్‌కు వృత్తులు ధన్యవాదాలు తెలిపారు. విషయం తెలుసుకున్న ఎంఆర్ఓ వేణుగోపాల్ అన్ని దానాల కన్న రక్తదానం చాలా గొప్పదని తెలిపారు. ఈ కార్యక్రమంలో హైమద్ అబ్బు, బ్లడ్‌బ్యాంక్ సిబ్బంది రాకేష్, రమణ, హెడ్‌కానిస్టేబుల్ జగత్‌రామ్ తదితరులు ఉన్నారు.

# ఇంటి ప్రహారీగోడ నిర్మాణంలో ఇద్దరి మధ్య గొడవ

**- ఒకరికి జైలుశిక్ష, జరిమానా**

__నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :__

నిర్మల్ పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన దోవర్ వెంకోబా, గజే అతీష్ అనే ఇద్దరి మధ్య ఇంటి ప్రహారీగోడ విషయంపై గొడవ జరిగింది. వీరిరువురి ఇళ్లు పక్క పక్కనే ఉండడంతో ప్రహారీగోడ నిర్మాణం చేయుచుండగా దోవర్ వెంకోబా గజే అతీష్‌పై చేయి చేసుకు కొట్టాడని పట్టణ పోలీసులు తెలిపారు. వీరిరువురి మధ్య మూడుసార్లు పంచాయతీ కూడా నిర్వహించారని, అయినాకూడా వీరిమధ్య గొడవ సద్దు మనుగలేదని, ప్రహారీగోడ నిర్మాణం చేసుకోవచ్చని పంచాయతీలో తీర్మాణించి పెద్దమనుషుల మధ్య ఒప్పందం కుదుర్చుకుని పత్రాన్ని వ్రాయించుకున్నారు. దోవర్ వెంకోబా గజే అతీష్‌పై దురుసుగా మాట్లాడుతూ చేతులతో ఇష్టం వచ్చినట్లు కొట్టాడని, చంపేస్తానని బెదిరించాడని పోలీసులు తెలిపారు. ఈ విషయమై ఎస్సై సునీల్ కుమార్ కేసు నమోదుచేసి నేరస్తుడిని అరెస్ట్‌చేసి ఈ కేసులో ఏపిపిఓ జి.రామకృష్ణ ఆరుగురు సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టగా సాక్షులు చెప్పిన దాంట్లో నిజం రుజువు కావడంతో అనేరస్థుడు దోవర్ వెంకోబాకు ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ఆర్.అజయ్ కుమార్ నేరస్థుడికి ఏడు రోజుల సాధారణ జైలుశిక్షతో పాటు రూ.1700 జరిమానా విధించి తీర్పు వెలువరించారని, ఈ విషయాన్ని ఎస్సై సక్రియానాయక్ తెలిపారు.

# రోడ్ సేఫ్టీ, డాడీస్ రోడ్ యాప్ డిస్ట్రిబ్యూషన్‌లో పాల్గొన్న సీఐ

__నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :__



నిర్మల్ జిల్లా భైంసా మండలంలోని మాటేగాం గ్రామంలో గణేష్ సిందే వారి డాడీస్ రోడ్ యాప్ జిల్లా డిస్ట్రిబ్యూషన్ తీసుకుని ప్రారంభోత్సవ కార్యక్రమంలో గ్రామీణ సీఐ చంద్రశేఖర్, ముధోల్ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. నూతన సాంకేతికత ద్వారా యాక్సిడెంట్ జరిగినప్పుడు ఆ బండి పై ఉన్న బార్‌కోడ్ స్టిక్కర్‌ని ఎవరైనా స్కాన్ చేసినప్పుడు లేదా కస్టమర్ కేర్‌కు కాల్‌చేయడం వల్ల 10 సెకన్ల లోపలే ఇన్ఫర్మేషన్‌ను వారి కుటుంబ సభ్యులకు తెలియజేయడం జరుగుతుందని, తదనంతరం వారిని ఎలా కాపాడుకోవచ్చో, రోడ్ సేఫ్టీ యాప్ గురించి గ్రామీణ సీఐ వివరించారు. ఇందులో ఐదు భద్రతా లాభాలు ఉన్నాయని వాటిలో యాక్సిడెంట్ అలర్ట్, బ్లడ్ బ్యాంక్ వివరాలు, పార్కింగ్ సమస్య, బండి ధృవపత్రాల భద్రత, టయింగ్ అలర్ట్ వంటివి ఉపయోగ పడతాయన్నారు. ఈ బార్‌కోడ్ స్టిక్కర్ వల్ల ఎన్నో భద్రతాభావాలు కలిగి ఉంటాయన్నారు.

## ఆల్ ఇండియా క్విజ్ పోటీలో పాల్గొనాలి

__నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :__

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఆర్‌బిఐ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నారని డిఈవో రవీందర్ రెడ్డి బుధవారం తెలిపారు. నిర్మల్ జిల్లాలో ప్రభుత్వ ఆధీనంలో పనిచేస్తున్న 168 ఉన్నత పాఠశాలల్లో 8,9,10 తరగతి చదువుతున్న విద్యార్థులను ఇద్దరిని ఎంపిక చేయాలని తెలిపారు. ఎంపిక చేసిన విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత అనే అంశంపై అన్ని భాషలలో జూన్‌లో క్విజ్ పోటీలు నిర్వహిస్తారని డీఈవో తెలిపారు.

నిర్మల్ వార్త



# కుంటాల జడ్పిటిసి కాంగ్రెస్ నుంచి ఎప్పుడో వెళ్లిపోయారు

**- కొత్తగామీరు జాయిన్ చేసుకునేది ఏముంది?**

**- ఆయన టీఆర్‌ఎస్‌లోనే ఉన్నారని అందరికి తెలిసిన బహిరంగ రహస్యం ఇది**

**- మళ్లీ ఉనికి కోసమే టీఆర్‌ఎస్ డ్రామాలు**

**- కాంగ్రెస్ పార్టీ ముధోల్ నియోజకవర్గ ఇంచార్జి ఆందన్‌రావు పటేల్**

__నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :__

కుంటాల జడ్పిటిసి గంగామణి బుచ్చన్న కాంగ్రెస్ పార్టీ నుంచి నాలుగు సంవత్సరాల క్రితమే వెళ్లిపోయారని, వారినఇ చేర్చుకున్నామంటూ ఉనికి కోసమే బీఆర్‌ఎస్ నాయకులు డ్రామాలాడుతున్నారని ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆనంద్‌రావు పటేల్ అన్నారు. వారితో కాంగ్రెస్‌కు ఎలాంటి సంబంధం లేదని, అసలు వారిని లెక్కల్లోనే తీసుకోలేదని తెలియజేశారు. తన ఉనికినఇ చాటుకోవడానికి ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి ఇలాంటి చర్యలకు పాల్పడడం సరికాదన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచి ఎమ్మెల్యే ఆ పార్టీకి మోసం చేసిన విషయం ప్రజలకు తెలుసు అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి గెలిచి ఇతర పార్టీలోకి వెళ్లిన వారికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. టీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వలసలు ప్రారంభమయ్యాయని నిర్మల్ నుంచి అధికార జడ్పిటిసి కాంగ్రెస్‌లో చేరిన విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. బీఆర్‌ఎస్‌లో నాయకులకు, కార్యకర్తలకు గౌరవం లేదని, పలువురు నాయకులు తమతో టచ్‌లో ఉన్నారని రానున్న రోజుల్లో వారే కాంగ్రెస్‌లోకి వస్తారన్నారు. ఏది ఏమైనా టీఆర్‌ఎస్ పార్టీ తమ ఉనికి కోసం ఎలాంటి నీచ రాజకీయాలకైనా సిద్దంగా ఉంటుందని ప్రజలు అన్ని అంశాలని గమనిస్తూనే ఉన్నారని, వచ్చే ఎన్నికల్లో జన రంజక పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీకి పట్టం కడతారని ధీమా వ్యక్తంచేశారు.

## అడెల్లి పోచమ్మను దర్శించుకున్న జడ్పిటిసి

__సారంగాపూర్, ప్రభాతవార్త :__



నిర్మల్ జిల్లా బీఆర్‌ఎస్ పార్టీ నుంచి బయటకి వచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంలో సారంగాపూర్ మండల కేంద్రంలోని అడెల్లి శ్రీ మహాపోచమ్మ ఆలయంలో బుధవారం జడ్పిటిసి పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారకు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు దశరథ్ రాజేశ్వర్, చవాన్ భీంరావు, సింగం భోజాగౌడ్, రాథోడ్ సురేష్, జాదవ్ లక్ష్మణ్, జాదవ్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు బీఆర్‌ఎస్ నాయకుల సమావేశం

__నేరడిగొండ, ప్రభాతవార్త:__

ఈనెల 25వ తేదీన జరిగే బీఆర్‌ఎస్ పార్టీ నియోజక వర్గ స్థాయి సమావేశ ఏర్పాట్లపై చర్చించేందుకు గురువారం 11గంటలకు ఆదిలాబాద్ పట్టణంలోని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు నివాసంలో బీఆర్‌ఎస్ నాయకుల సమావేశం ఉంటుందని ఎంపీపీ రాథోడ్ సజన్ ఒక ప్రకటనలో తెలిపారు. బోథ్ నియోజక వర్గంలోని అన్ని మండలాల బీఆర్‌ఎస్ పార్టీ ఎంపీపీలు, జడ్పీటీసీ, ఎంపీటీసీలు, మండల కన్వీనర్లు, బీఆర్‌ఎస్ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, పీఏసీఎస్ చైర్మన్లు, సర్పంచులు, ముఖ్య నాయకులు హాజరు కావాలని ఆయన కోరారు.

# యువవతకు క్రికెట్ కిట్స్ పంపిణీ

**-కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా క్రికెట్ కిట్స్ పంపీణీ చేసిన, సీఐ విద్యాసాగర్**

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త



రామగుండం పోలీసు కమిషనరేట్, మంచిర్యాల జిల్లా కోటపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని నక్కలపల్లి గ్రామంలో, నీల్వాయి పోలీస్స్టేషన్ పరిధిలోని కేతనపల్లి గ్రామంలో మంచిర్యాల డీసీపీ సుధీర్ కేకన్ ఆదేశాల మేరకు జైపూర్ ఏసీపీ నరేందర్, సీఐ విద్యాసాగర్ ఆధ్వర్యంలో ఎస్ఐ వెంకట్, పోలీస్ మీకోసం కార్యక్రమంలో భాగంగా నక్కలపల్లి, కేతనపల్లి గ్రామాల్లో యువతకి క్రికెట్ కిట్స్ అందించడం జరిగింది. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ యువత చెడె మార్గాలు నడవకుండా ఏజేన్సీలో ఇలాంటి కార్యక్రమాలు కమ్యూనిటీ పోలీస్ భాగంగా పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. యువత క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన కోరారు. క్రీడలు మానసిక ఉల్లాసం కలిగిస్తాయి అని, భవిష్యత్తులో క్రీడలతో స్పోర్ట్స్ కోటాతో ఉద్యోగాలకు అవకాశం ఉంటుంది అని చిన్నప్పటి నుండి క్రీడల పట్ల అవగాహన కలిగి ఉండాలి అని దీనితో ఆరోగ్యంగా ఉండి ఉన్నత లక్ష్యాలు సాధిస్తారు అని పోలీస్ వారు యువతకు ఎల్లవేళలా సహకరిస్తాం అని యువతను ప్రోత్సహించటంలో పోలీసులు ముఖ్య పాత్ర వహిస్తాం అని యువకులు గంజాయి, జూదం వంటి చెడు అలవాట్లకు, ఇతర చెడు, సంఘవిద్రోహకశక్తుల మార్గాల వైపు వెళ్లకుండా చదువుపై, భవిష్యత్తుపై ప్రత్యేక దృష్టి పెట్టి ఉద్యోగాలు సంపాదించి తల్లిదండ్రులకు పేరు నిలబెట్టాలని కోరారు. మీ గ్రామానికి మంచి గుర్తింపు తీసుకురావాలని, అసాంఘిక శక్తుల గురించిన ఎటువంటి సమాచారమైనా పోలీసులకు అందించాలని ఈ సందర్భంగా సీఐ యువకులకు పిలుపునిచ్చారు.

# మందమర్రి శ్రీచైతన్య పాఠశాలలో స్నాతకోత్సవ వేడుకలు

**-విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలి**

**-ప్రిన్సిపాల్ ఎ.నవీన్ కుమార్**

మందమర్రి, ప్రభాతవార్త

మందమర్రి పట్టణంలో గల శ్రీచైతన్య పాఠశాలలో ఘనంగా స్నాతకోత్సవ వేడుకలు బుధవారం రోజున గనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎ.నవీన్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించడంలో క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడంలో శ్రీచైతన్య విద్యాసంస్థలు ఎప్పుడు ముందు ఉంటుంది అని అందులో భాగంగానే నర్సరీ నుండి యూకేజీ వరకు విద్యను పూర్తి చేసుకొని ఒకటవ తరగతిలోనికి వెళ్తున్న సందర్భంగా విద్యార్థి, విద్యార్థులను చిన్నతనంలోనే వారిని ప్రోత్సహించడం కోసం, విద్యా ర్థులకు పట్టాలను బహుకరించి పిల్లలు ఇంకా ,చదువుపై ఆసక్తి చూపేందుకు పాఠశా లలో స్నాతకోత్స వం ఏర్పా టు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమానికి తల్లిదం డ్రులు వారి పిల్లలతో కలిసి వచ్చి ఈ కార్య క్రమంను విజయవంతం చేయడం చాలా సంతోషంగా ఉందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠ శాల డీన్ నాగేశ్వరరావు, సి.బ్యాచ్ ఇంచార్జ్ రమేష్ బాబు, ప్రైమరీ ఇంచార్జీ సునీత, ఉపా ధ్యాయ బృందం, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవం తం చేశారు. వీరిని పాఠ శాల యాజమాన్యం డైరె క్టర్ శ్రీవిద్య, చైర్మన్ మల్లంపల్లి శ్రీధర్, డిజియం జి.లక్ష్మ ణ్ రావు, ఆర్.ఐఎం. రాజు,





ఎజడ్ఎసి కోటేశ్వర్ రావులు, మంద మర్రి శ్రీచైతన్య స్కూల్ సిబ్బంది విద్యార్థులను

# వృద్ధుని హత్య చేసిన నేరస్తుడిని రిమాండ్‌కు తరలింపు

జన్నారం, ప్రభాతవార్త

వృద్ధుని హత్య చేసిన నేరస్తుడిని రిమాండ్‌కు తరలిస్తున్నట్లు లక్షెట్టిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వై.కృష్ణారెడ్డి తెలిపారు. బుధవారం రోజున జన్నారం పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాల్యాల గ్రామానికి చెందిన దాసండ్ల సుమన్ అనే యువకుడు మద్యంకు బానిసై పని లేకుండా తిరుగుతుంటే వరసకు పెద్దనాన్న అయిన అదే గ్రామానికి చెందిన పడితే పోషం(70) అనే వృద్ధుడు సుమన్‌ను తాగుడు



మాని పెళ్లి చేసుకోమని హితబోధ చేసినందుకు పోషంపై కక్ష పెంచుకుని మంగళవారం ఉదయం దుడ్డు కర్రతో పోషం తలపై కొట్టి హత్య చేశాడని తెలిపారు. సుమన్‌ను పట్టుకొని విచారిస్తే మద్యం సేవించవద్దని హితబోధచేసినందుకే హత్య చేసినట్లు ఒప్పుకున్నాడని దానితో ఆయనను రిమాండ్‌కు తరలిస్తున్నట్లు సిఐ కృష్ణరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతె పాటు ఉసనఐ పోచంపెల్లి సతీష్ వున్నారు.

# రఘుపతి రావు ట్రస్ట్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపీణీ

దండేపల్లి, ప్రభాతవార్త





పవిత్ర రంజానన పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని దండేపల్లి మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలకు చెందిన 260 ముస్లీం కుటుంబాలకు బుధవారం రంజాన్ తోఫా కానుకను అందజేశారు. డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్‌సాగర్ రావు ఈ సంద ర్భంగా సురేఖ మాట్లాడుతూ కొక్కిరాల రఘుపతి రావు ట్రస్ట్ ఆధ్వర్యంలో గత ఏడు సంవత్స రాలుగా ముస్లీంలకు ప్రతి రంజాన్ పండగకు ఈ కానుక ఇవ్వడం జరుగుతుందని అ న్నారు. అలాగే ఈ నియోజకవర్గంలోని సర్వ మతాల వారు వారి పడుగలను ఆనందంగా జరుపుకోవాలని మాకు తోచినంత సహాయం ట్రస్టు ద్వారా చేస్తున్నామని అన్నారు. ఎన్నికల్లో గెలుపోటములకు సంబంధం లేకుండా ట్రస్టు ద్వారా కార్యక్రమాలు నిరంతరం కొనసా గుతున్నాయని అదేవిధంగా మేమున్నంత కాలం ఈ నియోజవర్గం ప్రజలకు సేవ చేయడం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అక్కల వెంకటేశ్వర్లు, ఆర్జీపిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గడ్డం త్రిమూర్తి, ఎంపీటిసిలు ముత్యాల శ్రీనివాస్, తోట మోహన్, మాజీ ఎంపీపీ అక్కల శకుంతల, దండేపల్లి సర్పంచ్ భూక్యా చంద్రకళ, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు కార్యకర్తలు, మైనార్టీలు నాయకులు పాల్గొన్నారు.

మంచిర్యాల వార్త

# పిఎంజెజెబివై చెక్కు అందజేత

దండేపల్లి, ప్రభాతవార్త



దండేపల్లి మండల కేంద్రానికి చెందిన తోట రామన్న ఈ మధ్య కాలంఓల చనిపోగా తెలంగాణ గ్రామీణ బ్యాంకులో పిఎంజెజెబివై ద్వారా ఇన్సూరెన్స్ పొంది ఉండడంతో అతనికి ఇన్సూరెన్స్ ద్వారా వచ్చిన రెండు లక్షల రూపాయల చెక్కును బుధవారం మృతుని భార్య తోట కళావతికి దండేపల్లి తెలంగాణ గ్రామీణ బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ సతీష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ చంద్రకాంత్, అకౌంటెంట్ స్వామి, సతీష్, కిరణ్ కుమార్, సిఎస్పి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఐకేపి, వివోఏలను ప్రభుత్వం గుర్తించాలి

**-డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ**

దండేపల్లి, ప్రభాతవార్త



దండేపల్లి మండల కేంద్రంలో గత 17 రోజుల నుండి సమ్మె చేస్తున్న ఐకెపి వివోఏలకు మద్దతుగా దీక్షా శిబిరాన్ని బుధవారం సందర్శించి మద్దతు తెలిపారు. డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్‌సాగర్ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో మహిళా అభ్యున్నతి కోసం అలాగే ప్రభుత్వం చేపట్టే వివిధ కార్యక్రమాల్లో వివోఏలది కీలక పాత్ర అని అన్నారు. ఇంత సేవా కార్యక్రమాలు చేస్తున్న వారికి 3900 రూపాయల గౌరవ వేతనాన్ని ఇవ్వడం ప్రభుత్వ చేతగాని తనానికి నిదర్శనం అని అన్నారు. వీరికి గౌరవ వేతనం కాకుండా కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి రాగానే వీరికి ఉద్యోగ భద్రత కల్పిస్తూ జీతాలు పెంచుతామని అన్నారు. మద్దతుగా నిలిచిన సురేఖ ప్రేమ్‌సాగర్ రావుకు దండేపల్లి మండల పార్టీ కాంగ్రెస్ నాయకులకు వివోఏలు ధన్యవాదలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్జిపిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గడ్డం త్రిమూర్తి, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రూ.35లక్షలతో 5వ వార్డు బ్రిడ్జి పనులు ప్రారంభం

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త



పురపరిధిలోని 5వ వార్డు అమరవాది నుండి మంచిర్యాలకు వెళ్ళే రోడ్డు మార్గంలో బ్రిడ్జి పగుళ్ళు రావడంతో స్థానిక కౌన్సిలర్ జీలకర మహేష్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బాల్కసుమన్ దృష్టికి తీసుకువెళ్లగా ఊరి సమస్యని ఆమోదించి జనరల్ ఫండ్ నుంచి 35లక్షల నిధులను కేటాయించారు. బుధవారం రోజు మున్సిపల్ చైర్‌పర్సన్ జంగం కళ, వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణ ఆధ్వర్యంలో బ్రిడ్జి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ మాట్లాడుతూ గతంలో ఇంటర్నల్ రోడ్డు త్వరగా పూర్తి చేశామని ముమ్ముందు అన్ని పనులు పూర్తి చేసి ప్రజలకు సకల సదుపాయాలు ఏర్పాటు చేస్తామని అలాగే అభివృద్ధి పనులు జరుగుతున్న సందర్భంగా ఏవైనా చిన్న చిన్న లోటు పాట్లు ఉంటే ప్రజలు సమన్వయం పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ ఇంచార్జ్ గండ్ల సమ్మయ్య, కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

# బహుజన ఉద్యోగ ఉద్యమ శంఖారావం సదస్సును విజయవంతం చేద్దాం

*కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :*



హైదరాబాద్‌లోని బీఎంఆర్ సార్థ కన్వెన్షన్ ఇబ్రహీంపట్నం ఆర్‌టిఓ. కార్యాలయం మన్నెగూడ రంగారెడ్డి జిల్లాలో ఈనెల 22 ఆదివారం రోజున నిర్వహించే తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల బహుజన ఉద్యోగ ఉద్యమ శంఖారావ సదస్సను విజయవంతం చేద్దామని బహుజన ఉద్యోగులు పిలుపునిచ్చారు. బుధవారం కాగజ్‌నగర్ డీఒ భూమిలో సదస్సుకు సంబంధించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీ,ఎస్సీ,ఎస్టీ మైనార్టీ ఉద్యోగులందరూ సంఘటితమైన తెలంగాణ సామాజిక పరివర్త కోసం బహుజన ఉద్యోగులందరూ చట్టబద్ధంగా పోరాటాలు చేసి మన వంతు పాత్రను పోషించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్లలో అడక్వాసిని తొలగించాలని, ఓబీసి ఉద్యోగస్థులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని, అన్ని రంగాల ఉద్యోగాల్లో 52శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, జీవో 317 బాధిత ఉద్యోగులకు వారు కోరుకున్న వారి సొంత జిల్లాల్లోనే తిరిగి నియమించాలని, తదితర డిమాండ్ల సాధన కోసం నిర్వహించే బహుజన ఉద్యోగ ఉద్యమ శంఖారావానికి బీసి,ఎస్సీ,ఎస్టీ మైనార్టీ ఉద్యోగులు ఉపాధ్యాయులు వేలాదిగా తరలి వచ్చి విజయవంతం చేద్దామని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మేడిచరణ్‌దాస్, రిక్కాప్ వెంకట్, జాడి కేశవ్, దుర్గం ఇస్తారు, జంగం లక్ష్మయ్య, దుర్గం మోహన్, డాక్టర్ తెమాజీ దోంగ్రె, సంతోష్ దోంగ్రె, గజానంద్ దోంగ్రె, ప్రదీప్‌కుమార్ జుమిడి, విలాస్ దుర్గే, శ్రీవాస్‌వాస్ జాడే తదితరులు పాల్గొన్నారు

# నూతనంగా ఏర్పాటు చేసిన ఫైరింగ్ రేంజ్‌ను ప్రారంభించిన ఐజి చంద్రశేఖర్

*వాంకిడి,ప్రభాతవార్త :*



వాంకిడి మండల ఇంధాని గ్రామ శివారులో నూతనంగా నిర్మించిన ఆసిఫాబాద్ జిల్లా ఫైరింగ్ రేంజ్‌ను నార్త్ జోన్ ఐజీ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ఎస్పి కె. సురేష్‌కుమార్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐజి చంద్రశేఖర్‌రెడ్డితో పాటు జిల్లా ఎస్పి,అదనపు ఎస్పిలు ఈ నూతన ఫైరింగ్ రేంజ్‌లో ఫైరింగ్ ప్రాక్టీసు చేశారు. అనంతరం ఐజి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ పరిధిలో విధులు నిర్వహించిన పోలీస్ అధికారులు, సిబ్బంది మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి ఫైరింగ్ రేంజ్‌లో ఫైరింగ్ నిర్వహించేవారు. ఇది దృష్టిలో ఉంచుకొని ఆసిఫాబాద్ జిల్లా ఎస్పి సురేష్‌కుమార్ ప్రత్యేకంగా ఫైరింగ్ రేంజ్ ఏర్పాటు చేయాలని నిర్ణయం చేయడం జరిగింది. ఇందుకోసం ఇంధాని గ్రామ శివారులో పోలీస్‌శాఖకు చెందిన భూమిలో కొత్తగా ఫైరింగ్ రేంజ్ ఏర్పాటు చేయడం జరిగింది. రానున్న రోజుల్లో ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బంది ఫైరింగ్ శిక్షణ కోసం ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రంలో ట్రైనీ కానిస్టేబుళ్లకు కూడా ఇదే ఫైరింగ్ ప్రాక్టీస్ చేస్తారన్నారు. ఈ ఫైరింగ్ రేంజ్ నిర్మాణంలో శ్రమించిన పోలీస్ అధికారులు, సిబ్బందికి ఐజి చంద్రశేఖర్ రెడ్డి అభినందనలు తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమంలో సహాయ సహకారాలు అందించిన వారికి ఐజీ చేతుల మీదుగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, ఎస్పీ అడ్మిన్ అచ్చేశ్వర్‌రావు, జిల్లా అదనపు ఎస్పీ (ఏఆర్) భీమ్‌రావు, ఆసిఫాబాద్ డీఎస్పి శ్రీనివాస్, కాగజ్‌నగర్ డీఎస్పి కరుణాకర్, వాంకిడి సీఐ శ్రీనివాస్, టాస్క్‌ఫోర్స్ సీఐ సుధాకర్, వాంకిడి ఎస్ఐ సాగర్, జిల్లాలోని సీఐలు,ఎస్ఐలు పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

**మద్దతు తెలిపిన వివిధ పార్టీ నాయకులు**

*ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :*



వివిధ మీడియా రంగాల్లో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ప్రభుత్వం వెంటనే ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని మంజూరు చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు విశ్వ ప్రసాద్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్ డిమాండ్ చేశారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ కుమ్రం భీం జిల్లా శాఖ అధ్యక్షుడు గణపురం మహేష్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు సురేందర్ రావు అధ్యక్షతన నిర్వహించిన జర్నలిస్ట్‌లకు ఇండ్ల స్థలాల మంజూరుకై సంతకాల సేకరణ కార్యక్రమానికి హాజరైన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ప్రభుత్వం జర్నలిస్టులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కుమ్రం భీం జిల్లాలో 2011లో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అందజేశారని, అప్పటి నుండి ఎంతో మంది ఈ రంగంలోకి వచ్చినప్పటికి ఎవరికి ప్రభుత్వం గుర్తింపు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్‌ల పరిష్కారం కోసం ప్రభుత్వం శ్రద్ధ చూపాలని తెలిపారు. సమాజానికి సేవ చేసే జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలన్నారు. సంఘం జిల్లా అధ్యక్షుడు మహేష్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే అక్రెడిటేషన్ కార్డులతో సంబంధం లేకుండా వర్కింగ్ జర్నలిస్టు ప్రతీ ఒక్కరికి ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని అన్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న రెండో విడత అక్రిడేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ వేగవంతం చేయాలని కోరారు. జాతీయ కౌన్సిల్ సభ్యుడు సురేందర్‌రావు మాట్లాడుతూ జర్నలిస్టుల రైల్వేలో గతంలో రాయితీ ఉండేదని, ప్రభుత్వం దానిని రద్దు చేశారని, వెంటనే రాయితీ పునరుద్ధరించాలన్నారు. జర్నలిస్టు వృత్తినే నమ్ముకుని జీవిస్తున్న అనేకమంది ఇళ్ల స్థలాలు లేకలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన సంతకాల సేకరణకు వివిధ జర్నలిస్టు సంఘాల నాయకులు మద్దుతు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపి జిల్లా ప్రదాన కార్యదర్శి ధోని శ్రీశైలం, టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు కృష్ణమోహన్ గౌడ్, మహమ్మద్ ఆసీఫ్, రవి,బాలాజీ,జలీల్, శ్రీకాంత్, జయంత్, రాజు, ధనుంజయ్, ప్రకాష్ అశోక్‌గౌడ్, ఖలీల్, లలిత్, మహేష్, వెంకటేష్, శివ, మొయిన్, సంతోష్ పాల్గొన్నారు.

# ఐకేపి వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి

*కెరమెరి,ప్రభాతవార్త :*



కెరమెరి మండల మహిళ సమాఖ్య కెరమెరి మండల కేంద్రంలో స్థానిక ఐకేపి విఓఏ ఉద్యోగుల నిరవధిక సమ్మె మూడో రోజు సందర్భంగా కుటికెల ఆనంద్‌రావు వీఓఏల జిల్లా కార్యదర్శి, మొహర్లే శ్రీధర్ మండల అధ్యక్షుడు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఐకేపి వీఓఏల ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని గత కొన్ని రోజుల నుండి నిరసన కార్యక్రమాలు చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం చాలా దారుణమని అన్నారు.ఈ రాష్ట్రంలో మంత్రులకు, ఎమ్మెల్యేలకు జీతాలు పెంచిన ప్రభుత్వం, వీఓఏలకు జీతాలు ఎందుకు పెంచడం లేదో అర్థం కావడం లేదని , ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఐకేపి వీఓఏల ఉద్యోగుల సంఘం నిరవధిక సమ్మె బాట పట్టారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఐకేపి వీఓఏల సమస్యలు పరిష్కరించాలని, వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం చెల్లించాలని, లేకపోతే రాబోయే రోజుల్లో ఆందోళన పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తు న్నామన్నారు.వీఓఏలు ఇందిరా, సుజాత, శారద,పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ కూలీలపై తేనెటీగల దాడి

**-కూలీలను పరామర్శించిన జడ్పీ చైర్మన్**

*ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :*



ఉపాధిహామీ కూలీలపై ఒక్కసారిగా తేనెటీగలు దాడి చేసిన ఘటన ఆసిఫాబాద్ మండలంలో చోటు చేసుకుంది. కూలీలు తెలిపిన వివరాల ప్రకారం.. ఆసిఫాబాద్ మండలంలోని కొటగూడ గ్రామానికి చెందిన 50 మంది ఉపాధిహామీ కూలీలు రోజువారిగా పనులు నిర్వర్తిస్తున్నారు. బుధవారం ఉదయం గ్రామ శివారులో కూలీలు ఉపాధి హామీ పనులు నిర్వర్తిస్తుండగా తేనెటీగలు ఒక్కసారిగా దాడి చేశాయి. ఈ దాడిలో 20 మందికి గాయాలయ్యాయి. గ్రామ సర్పంచ్ లక్ష్మీనారాయణ వారిని ఆటోలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు సకాలంలో వారికి చికిత్సను అందించారు. ఈ విషయం తెలుసుకున్న జడ్పీ చైర్మన్ కోవలక్ష్మి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని కూలీలను పరామర్శించారు. చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్యం అందించాలని జడ్పీ చైర్‌పర్సన్ వైద్యులను కోరారు.

# కొనసాగుతున్న వీఓఏల సమ్మె

*ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :*



డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ ఐకేపీ వీఓఏలు చేపట్టిన సమ్మె కొనసాగుతోంది. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట నిర్వహిస్తున్న సమ్మె మూడో రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు సీఐటీయూ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలు రూ. 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వీవోఏలను దృష్టిలో ఉంచుకొని తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. సమ్మెలో సీఐటీయూ నాయకులు లోకేష్, తదితరులు ఉన్నారు.

# ఉచిత కంటి శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

*కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :*



శ్రీ కొత్తపల్లి వెంకటలక్ష్మి-చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటి వారి ఆధ్వర్యంలో కిమ్స్ మల్టీ స్పెషాలిటి హాస్పిటల్ నందు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, డాక్టర్ అనిత ప్రతీ శనివారం నిర్వహించే ఉచిత కంటి పరీక్షల్లో భాగంగా బుధవారం 11 మందికి ఆపరేషన్ నిమిత్తం వారికి భోజన సదుపాయం, ప్రయాణ చార్జీలు సమకూర్చి బెల్లంపల్లి అయన్స్ కంటి ఆసుపత్రికి పంపించినట్లు వారు తెలిపారు. ప్రతి శనివారం నిర్వహించే ఉచిత కంటి శిబిరాన్ని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గోపి,కిమ్స్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణాల్లో నాణ్యతకు తిలోదకాలు

**-మామూళ్ల మత్తులో అధికారులు**

**-ఇబ్బందుల్లో గ్రామస్తులు**

బోథ్, ప్రభాతవార్త:



రోడ్డు నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి మన్నికగా ఉండేలా నిర్మించాలి. కానీ వేసిన రోడ్ల నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో మున్నాళ్ల ముచ్చటగానే మిగిలిపోతున్నాయి. రోడ్లు వేసే సమయంలో అధికారులు దగ్గరుండి పరిశీలిస్తే సదరు కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటిస్తారు. కానీ అధికారులే కాంట్రాక్టర్లకు దాసోహం అయితే కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా పనులు చేయడం సర్వసాధారణం. వివరాల్లోకి వెళ్తే... బోథ్ మండలంలోని బోథ్ కుచులాపూర్ నుంచి కండిపెల్లి వరకు సాగుతున్న రోడ్డు నిర్మాణం పనులు అత్యంత నాసిరకంగా జరుగుతున్నాయి. సుమారు రూ. 6.12కోట్లతో చేపట్టిన ఈరోడ్డు నిర్మాణ పనులకు సంబధించిన పనులపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా పనులు సాగిస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. రోడ్డు నిర్మాణ పనులు గత కొన్ని నెలలుగా కొనసాగుతున్నాయి. రోడ్డు నిర్మాణం విషయంలో నాణ్యతను పక్కకు పెట్టి పనులు పూర్తి చేశామా లేదా అన్నట్లుగా పనులు కొసాగిస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. రోడ్డు నిర్మాణ దశలో వేయాల్సిన మెటీరియల్, గ్రావెల్‌సెను నాసిరకంగా ఉన్న వాటిని ఉపయోగిస్తున్నారని ఆరోపిస్తున్నారు. నాణ్యమైన గ్రావెల్స్ వేయాల్సింది పోయి మట్టిని తరలించి రోడ్డు పనులు కొనసాగిస్తున్నారు. వేసిన మెటీరియల్‌పై క్యూరింగ్ కొనసాగించకుండానే పనులు నిర్వహిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు పనులను తనిఖీ చేయాలని ఆయా గ్రామాల గ్రామస్తులు కోరుతున్నారు.

## ఎమ్మెల్యే జోగురామన్న అభివృద్ధిపై దృష్టి సారించాలి : సుహాసినిరెడ్డి

బేల, ప్రభాతవార్త:



ప్రజా సమస్యల పరిష్కారానికి వస్తున్నా మీ ఆడపడుచుగా కార్యక్రమాన్ని చేపట్టినట్లు బీజేపీ రాష్ట్ర నాయకురాలు, మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సుహాసినిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని మాంగ్రుడ్, శంకర్‌గూడ గ్రామాలలో పార్టీ నాయకులతో కలిసి పర్యటించారు. ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ప్రజలకు కనీస వసతులు లేవని, ఎమ్మెల్యే ఇకనైనా అభివృద్ధిపై దృష్టి సారించాలని అన్నారు. గ్రామస్తులకు చెందిన వ్యవసాయ భూములు మహారాష్ట్ర ప్రాంతంలో ఉన్నాయని, దీనివల్ల పంట అమ్ముకోవడానికి ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు తెలిపారు. ఈవిషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించే విధంగా చూస్తామన్నారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు దత్త నిక్కం, విలాస్ పటేల్, అక్షయ్, అఖిల్, పురుషోత్తం పాల్గొన్నారు.

## నిరుద్యోగుల సమర భేరి సభను విజయవంతం చేద్దాం

**-డీసీసీ అధ్యక్షులు సాజిద్‌ఖాన్**

బేల, ప్రభాతవార్త:



టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నిర్వహించే నిరుద్యోగుల సమర భేరి సభను విజయవంతం చేద్దామని డీసీసీ అధ్యక్షుడు సాజిద్‌ఖాన్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 26వ తేదీన ఆదిలాబాద్ జిల్లాలో నిరుద్యోగ నిరసన చేపట్టడానికి ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి రేవంత్‌రెడ్డి వస్తున్నారని తెలిపారు. 26వ తేదీన పట్టణ కేంద్రంలోని తనిషా గార్డెన్ నుంచి కలెక్టర్ చౌక్, వినాయక్‌చౌక్ గుండా అంబేద్కర్ చౌక్ చేరుకొని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడే నిరుద్యోగ సమర భేరి కార్నర్ మీటింగ్ ఉంటుందన్నారు. ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీ, మహిళ కాంగ్రెస్ నాయకులు, యువకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సంజయ్ గుండ వార్, మాజీ జడ్పీటీసీ నాక్లే రాందాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వామన్ వాంక్డే, బోథ్ నియోజక వర్గ ప్రతినిధి ఎండి సద్దాం పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



ప్రజల దాహార్తిని తీర్చడానికి స్వచ్ఛంద సంస్థలు చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. ఆధిత్య ఖందేష్కర్ సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక నేతాజీ చౌక్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బుధవారం ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం స్థానికులకు మంచినీటిని అందజేశారు. ఈకార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు ఆదిత్య ఖందేష్కర్, నాయకులు మెట్టు ప్రహ్లాద్, సనాతన హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు ప్రమోద్‌కుమార్ ఖత్రి, కౌన్సిలర్ ప్రకాష్, సొసైటీ సభ్యులు సాయి, సందీప్ పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించాలి

ఉట్నూర్, ప్రభాతవార్త:

ఉట్నూర్ మండల ప్రజలు, నాయకులు బుధవారం అడిషనల్ కలెక్టర్ రిజ్వాన్ భాషాను కలిశారు. ఈసందర్భంగా మండలంలోని పలు గ్రామ పంచాయతీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని అడిషనల్ కలెక్టర్‌ను ఎంపీపీ పంద్రా జైవంత్ రావు కోరారు. ఈకార్యక్రమంలోఎంపీపీతో పాటు పలు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## నూతన అంబేద్కర్ విగ్రహానికి భూమి పూజ

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడుస్తూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. పట్టణంలోని రిమ్స్ ఎదుట పురపాలకం తరపున తొమ్మిది లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయనున్న అంబేద్కర్ విగ్రహ పనులకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ముందుగా బౌద్ధుడు, అంబేద్కర్ చిత్రపటాల వద్ద పుష్పాంజలి ఘటించారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్మన్ జహీర్ రంజాని, రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు దుర్గం శేఖర్ పాల్గొన్నారు.

## టోల్ ప్లాజా వద్ద మెడికల్ క్యాంపు

నేరడిగొండ, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని రోల్ మామడ టోల్ ప్లాజా వద్ద బుధవారం డాక్టర్ సద్దాం మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈసందర్భంగా మెడికల్ క్యాంపు 30 మందికి షుగర్, బీపీ మెడికల్ టెస్టులు నిర్వహించి, నిర్ధారణ చేయడం జరిగింది. ఎవరికైనా షుగర్ గానీ, బీపీ గానీ ఉన్నట్లు నిర్ధారణ జరిగిన వారికి వాటికి సంబంధించిన మందులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో డాక్టర్ సద్దాం, ఎల్‌టీ రవి, హెల్త్ అసిస్టెంట్ హరికుమార్‌గౌడ్, ఏఎన్‌ఎం అమ్మిబాయ్, కాంపౌండర్ రవికాంత్, టోల్‌ప్లాజా వర్కర్స్ పాల్గొన్నారు.

ఆదిలాబాద్ వార్త
మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

జైనథ్, ప్రభాతవార్త:



మండల కేంద్రానికి చెందిన నారకట్ల పోచన్న (75) ఇటీవల మృతి చెందారు. ఈవిషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జోగురామన్న గ్రామానికి చేరుకొని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ప్రగాఢ సానుభూతిని తెలియపర్చారు. ఎమ్మెల్యే వెంట డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, గ్రామ సర్పంచ్ దుమాల దేవన్న, రైతుబంధు మండల అధ్యక్షుడు లింగారెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ పురుషోత్తంయాదవ్, పీఏసీఎస్ డైరెక్టర్ ఆడెల్లు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మల వెంకట్‌రెడ్డ, దేవాదాయ శాఖ మాజీ చైర్మన్ పి. వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు లక్ష్మన్నయాదవ్, గడ్డం జగదీష్‌రెడ్డి, పులివైన గణేష్ యాదవ్, ఇతర బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీఏజీఎస్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

ఆదిలాబాద్,ప్రభాతవార్త:

మే 5,6,7 తేదీల్లో భద్రచలం పట్టణంలో జరిగే తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర 3వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆత్రం కిష్టన్న, పూసం సచిన్‌లు పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని టీఏజీఎస్ కార్యాలయంలో మహాసభలకు సంబంధించిన కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఆదివాసీ సంస్కృతి పరిరక్షణ, స్వయం పాలన, హక్కులకై పోరాటం నినాదంతో ఏర్పడిన తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్రంలో గిరిజన సమస్యల పరిష్కరించాలని అనేక పోరాటాలను నిర్వహించిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదివాసీ వ్యతిరేక విధానాలపై చాంపియన్ పోరాటాలని నడిపిందన్నారు. 3వ మహాసభలను నిర్వహించి గిరిజన సమస్యలు పరిష్కారానికి తీర్మానాలు చేయడం జరుగుతుందన్నారు. ఈ రాష్ట్ర మహాసభలకు జాతీయ నాయకులు మిడియం బాబురావు, బృంద కరత్, వివిధ రాష్ట్రల ప్రతినిధులు హాజరవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బైరి సోమేష్, జిల్లా నాయకులు ఉయిక విష్ణు, కనక మలుకు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

ఉట్నూర్, ప్రభాతవార్త:



మండల వైస్ ఎంపీపీ ధవులే బాలాజీ మాతృమూర్తి లక్ష్మీబాయ్ గత మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. ఈవిషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ దండే విఠల్, బీఆర్ఎస్ యువజన నాయకుడు భుక్యా జాన్సన్‌నాయక్ వెళ్లి పరామర్శించారు. వైస్ ఎంపీపీ బాలాజీకి ధైర్యంగా ఉండాలని చెప్పారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ పంద్రా జైవంత్‌రావు, స్థానిక సర్పంచ్ మల్లిక, బీఆర్ఎస్‌వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్, సల్గరే రవీందర్, కాటం రమేశ్, హరీశ్, స్వామి, పాండురంగ్, నంద భూపతి, గంగాధర్ పాల్గొన్నారు.

## ఆలయానికి కాషాయం రంగు అందజేత

బేల, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని డౌన గ్రామ పంచాయతీలో మాజీ ఎంపీపీ కుంట రఘుకుల్‌రెడ్డి గ్రామంలో కొత్తగా నిర్మిస్తున్న ఆలయానికి వంద లీటర్ల కాషాయం రంగును తన వంతు సాయంగా బుధవారం అందజేశారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాథోడ్ రోహిదాస్, గ్రామపెద్దలు ఉన్నారు.

# కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

హాజీపూర్, ప్రభాతవార్త



హాజీపూర్ మండలంలోని బుధవారం పడ్తన్‌పల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాననయం కొనుగోలు కేంద్రంను ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావుతో కలిసి జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ అధికారులు అంచనా ప్రకారం ఈ ఏడాది రెండు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందన్నారు. జిల్లా మొత్తంలో 244 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. గన్నీ బ్యాగుల కొరత లేకుండా చూస్తామన్నారు. కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. తప్పనిసరిగా కొనుగోలు కేంద్రాల్లో నారు, భోజనం రైతులకు ఏర్పాటు చేయలన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యానికి ప్రభుత్వం మద్దతు ధర కల్పిస్తుందన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రైతుల సంక్షమం కోసమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మందపల్లి స్వర్ణలత-శ్రీనివాస్, డీసీఎంఎస్ చైర్మన్ తిప్పని లింగన్న, తహసిల్దార్ జాడి రాజలింగం, మండల వ్యవసాయధికారిణి మార్గం రజిత, వైస్ ఎంపీపీ బేతు రమాదేవి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు గొల్ల శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మొగిలి శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్లు కోటే సత్తయ్య, మల్రాజ్ రామారావు, జెడ్పీకో ఆప్షన్ నయీం పాషా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఒడ్డె శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచులు కొట్టే మహేందర్, ఎంపీటీసీలు జాడి వెంకటేష్ నాయకులు మల్రాజ్ సునీల్ రావు, కోట చిన్నసత్యగౌడ్, లగిశెట్టి రాజయ్య, గూడ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ తోఫాలు పంపిణీ

**-కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ముస్లీం మహిళలకు రంజాన్ తోఫా అందజేత**

హాజీపూర్, ప్రభాతవార్త



హాజీపూర్ మండల కేంద్రంలో మండలంలోని ముస్లీంలకు రంజాన్ తోఫాలను కొక్కిరాల రఘుపతి రావు ట్రస్ట్ ఆధ్వర్యంలో డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ అందజేశారు. ఈ సందర్భంగా సురేఖ తాము అధికారంలో లేకపోయినా నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని గుర్తు చేశారు. కానీ అధికార పార్టీ నాయకులు అధికారంలో ఉన్న కూడా ప్రజలను పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఈ సేవ కార్యక్రమాలను మరో పది సంవత్సరాల పాటు కొనసాగిస్తామని తెలిపారు. తమకు ఒక్క అవకాశం ఇస్తే నియోజవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తామని సురేఖ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా అధ్యక్షులు తోట రవి, కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు పెంట రజిత, ఎంపీటీసీలు ఒడ్డె బాలరాజ్, డేగ బాపు, మంచిర్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వైసన చైర్మన్ రాసమల్ల శ్రీనివాస్ గౌడ్, ఓబీసీ మండల అధ్యక్షులు కుటుంబరావు, కాంగ్రెస్ పార్టీ నగేష్, నర్సింగారావు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎంపీటీసీ బీఆర్ఎస్‌లో చేరిక

దండేపల్లి, ప్రభాతవార్త



బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో పలువురు చేరుతున్నారని మంచిర్యాల శాసన సభ్యులు నడిపెల్లి దివాకర్ రావు అన్నారు. బుధవారం దండేపల్లి మండలం మేదరిపేట ఎంపీటీసి కొంగల నవీన్ కాంగ్రెస్ పార్టీని వీడ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆయనకు ఎమ్మెల్యే దివాకర్ రావు పార్టీ కండువా కప్పి పార్టీలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ కొంగల నవీన్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు వద్ద ఎంత పెద్ద పదవులు ఉన్న వారికి అయినా విలువలేదని కాంగ్రెస్ పార్టీలో నాయకత్వ లోపం కోల్పోయిందని బడా నాయకులు ఒకరినోకరికి సఖ్యత లేక కార్యకర్తలను కిందిస్థాయి నాయకులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఎంపీటీసీగా తనకు తగిన ప్రాధాన్యత ఇవ్వకపోగ గుర్తింపు కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ చేస్తున్నటువంటి అభివృద్ధి, సంక్షేమ పథకాలకు అలాగే శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు చేస్తున్నటువంటి అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గడ్డం శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చుంచు శ్రీనివాస్, రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ మోటపలుకుల గురవయ్య, మాజీ డిసిఎంఎస్ అధ్యక్షులు కేతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు డంక లక్ష్మణ్, మాజీ వైస్ ఎంపీపీ ఆకుల రాజేందర్, మాజీ ఎంపీపీ బండారి మల్లేష్, కోర్విచెల్మ ఎంపీటీసీ ముత్తె రాజన్న, బీఆర్ఎస్ నాయకులు గడ్డం రామచందర్, మిల్కురి భీమన్న, ఏల్గురి వేణు, పిట్టల అశోక్, బోడ నర్సింగ్, జీవన్ పాల్గొన్నారు.

## ఐకెపి వివోఏలు చేస్తున్న సమ్మెకు బిజేపి మద్దతు

బెల్లంపల్లి, ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ మంచిర్యాల జిల్లా తాండూర్ మండల శాఖ ఆధ్వర్యంలో మండలం లోని ఎంపీడివో కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మె చేస్తున్న ఐకెపి వివోఏలకు సంఘీభావంగా మద్దతు తెలిపి, వారి యొక్క న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పాగిడి చిరంజీవి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చిలువెరి శేషగిరి, బిజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏముర్ల ప్రదీప్‌లు పాల్గొన్నారు.

## విధులు విస్మరిస్తే కఠిన చర్యలు

నేరడిగొండ, ప్రభాతవార్త:



పీహెచ్‌సీలో వైద్యులు, సిబ్బంది సక్రమంగా పని చేయాలని, విధులు విస్మరిస్తే కఠిన చర్యలు తప్పవని డీఎంహెచ్ఓ రాథోడ్ నరేందర్ అన్నారు. నేరడిగొండ పీహెచ్‌సీని బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. అనంతరం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా టీబీ అధికారి శ్రీకాంత్, డాక్టర్ సద్దాం, వైద్య సిబ్బంది హరికుమార్‌గౌడ్, తదితరులు ఉన్నారు.

## గ్రామాలలో కంటి వెలుగు ప్రారంభం

జన్నారం, ప్రభాతవార్త



మండలంలోని పలు గ్రామాలలో కంటివెలుగు శిబిరాలను ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు కలిసి ప్రారంభించారు. బుధవారం రోజున జన్నారం మండలంలోని రాంపూర్ గ్రామంలో సర్పంచ్ అలుగునూరు సులోచన రవి, ఎంపీటీసీ దర్శనాల వెంకటస్వామి అదేవిధంగా కవ్వాల్ హాస్టల్ తండా గ్రామంలో సర్పంచ్ బనావత్ జయశ్రీ సంతోష్, ఎంపీటీసీ సౌజన్యలు ఆయా గ్రామల గ్రామపంచాయతీ కార్యాలయాల ఆవరణలో కంటివెలుగు శిబిరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి సమస్యలతో బాధపడే వారు కంటివెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని చూసించారు. కంటి సమస్యలు ఉన్నవారికి తగిన మందులు, కంటి అద్దాలు ఉచితంగా అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు జుబేర్, ప్రదీప్, సూపర్‌వైజర్ పోసాని, హెల్త్ అసిస్టెంట్లు కమలాకర్, మాధవి, రాంబాబు, ఆయా గ్రామాల ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ఆధాలు, ఏఎన్ఎంలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఓసీని సందర్శించిన ప్రీ మన్‌సూన్ ఆడిట్ కమిటీ

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త



ఆర్.కె.పి. ఓసీన ప్రీమన్‌సూన్ ఆడిట్ కమిటీ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంలో భాగంగా డిప్ సైడ్ గార్లండ్ డ్రైవ్, పంపింగ్ స్టేషన్, దక్షిణం వైపు సీసనల్ నాలా, సెట్లింగ్ పాండ్స్, డంప్ గార్లాండ్ డ్రైవ్ పబ్లిక్ రోడ్ సైడ్ అన్ని కల్వర్టులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా సేఫ్టి ఆఫీసర్ వెంకటరమణ, ఏరియా సర్వే ఆఫీసర్ జైనుల్లాబుద్దిన్, పద్మరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఈపి ఆపరేటర్లకు ప్రమోషన్లు ఇవ్వాలి

నస్పూర్, ప్రభాతవార్త



ఈపి ఆపరేటర్లకు ప్రమోషన్లు ఇవ్వాలని కోరుతూ బుధవారం హెచ్ఎమ్ఎస్ నాయకులు శ్రీరాం పూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి.సంజీవ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2021 అక్టోబర్ నెలలో ప్రమోషన్స్ ఇవ్వ వలసి ఉండగా ఇప్పటి వరకు ఇవ్వకపోవడంతో కార్మికులు నష్టపోతున్నారని అన్ని ఏరియాల్లో ఇచ్చి కేవలం బెల్లంపల్లి, రామగుండం ఏరియాలలో మాత్రమే ఇవ్వలేదని ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి వెంటనే ప్రమోషన్స్ ఇవ్వాలని లేదంటే హెచ్ఎమ్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రిన్సిపాల్‌ను సన్మానించిన అధ్యాపకులు

కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డి.లక్ష్మినర్సింహ కాకతీయ విశ్వవిద్యాలయం నుండి పీహెచ్‌డి పూర్తి చేసి డాక్టరేట్ పొందినందున కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు ప్రిన్సిపల్ లక్ష్మినర్సింహంను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సీహెచ్ రాజు మాట్లాడుతూ అధ్యాపక వృత్తిలో కొనసాగుతూ తెగులు సాహిత్యంలో పీహెచ్‌డీ పూర్తి చేయడం అభినందనీయమని అన్నారు. కళాశాల అకడమిక్ కోఆర్డినేటర్ డి.జనార్ధన్ మాట్లాడుతూ విద్యార్థులు సైతం విజేతల నుండి స్ఫూర్తి పొంది జీవితంలో రాణించాలని పేర్కొన్నారు. అనంతరం అధ్యాపకులు, విద్యార్థులు ప్రిన్సిపల్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎం. రాజేశ్వర్, టి.దత్తాత్రేయ, వి.దేవేందర్,డా.డి.టేమాజి, వెంకటేశం, శారద,రోజ్‌మేరి పాల్గొన్నారు.

# తర్నం బ్రిడ్జిని రాజకీయం చేయవద్దు

**- ఎమ్మెల్యే జోగురామన్న**

జైనథ్, ప్రభాతవార్త:



మండలంలోని తర్నం బ్రిడ్జి విషయాన్ని రాజకీయం చేయడం సమంజసం కాదని, ప్రజలకు ఇబ్బంది తలెత్తకుండా పూర్తి చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. జైనథ్ మండలంలోని తర్నం బ్రిడ్జి ప్రకృతి వైపరీత్యాలతో పూర్తిగా దెబ్బతిన్న నేపథ్యంలో వంతెన గుండా రాకపోకలు నిలిపి వేశారు. కాగా ఆడ, కంట గ్రామాల మీదుగా లారీల రాకపోకలు కొనసాగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వ పరిధిలోని తరడో వంతెన నిర్మాణం పూర్త య్యేంత వరకు ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారిస్తున్న క్రమంలో లారీల డ్రైవర్‌లను స్థానిక బీజేపీ నేతలు నిర్ధాక్షిణ్యంగా కొడుతూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపిస్తూ లారీ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జోగు రామన్న అక్కడికి చేరుకొని వారిని అక్కడ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. లారీ డ్రైవర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి చర్యలు చేపడుతామని భరోసా కల్పించారు. సమస్య పరిష్కారానికి చేపట్టనున్న చర్యలను వివరించి, వారికి ధైర్యం ఇవ్వడంతో డ్రైవర్లు హర్షం వ్యక్తం చేశారు. బ్రిడ్జి వద్ద ప్రత్యామ్నాయ మార్గా లతో పాటు ఆడ, కంట గ్రామాల మీదుగా చేపట్ట నున్న రోడ్డు విస్తర్ణ పనుల గురించి సంబంధిత అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. ఆయన వెంట డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, ఆదిలాబాద్ మార్కెట్ మాజీ చైర్మన్ మెట్టు ప్రహ్లాద్, రూరల్ సీఐ కోళ నరేష్‌కుమార్, ఎస్సై పెర్సిస్ బిట్ల ఉన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జోగురామన్న మాట్లాడుతూ తరోడ బ్రిడ్జి గత రెండేళ్ల కిందటే కేంద్రం పరిధిలోకి వెళ్లిందని, బ్రిడ్జి నిర్మాణం పూర్తి కావడానికి మరో రెండు సంవత్స రాలు పట్టే అవకాశం ఉందని తెలిపారు. ప్రజల రాకపోకలకు ఇబ్బంది తలెత్తకుండా 39లక్షల రూపాయల వ్యయంతో ప్రత్యామ్నాయ రహా దారిని నిర్మించనున్నామని, అందుకు సంబం ధించిన పనులు త్వరలోనే ప్రారంభ మవు తాయని తెలిపారు. లాండసాంగి, ఆడా, కంట మీదుగా 40కోట్ల వ్యయంతో రోడ్డు విస్తరణ పనులు ప్రారంభంకానున్నాయని, టెండర్ ప్రక్రియ పూర్తి కాగానే పనులు ప్రారంభిస్తామని వివరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమ స్యలను పరిష్కరించే దిశగా శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామన్నారు. బీజేపీ నాయకులు ఈవిషయాన్ని రాజకీయ లబ్దికోసం వాడుకోవాలని చూడడం సమంజసం కాదన్నారు. కేంద్రం పరిధిలోని ఉన్న బ్రిడ్జి నిర్మాణాన్ని స్థానిక సమస్యగా చిత్రీకరిస్తున్నారని, ఇప్పటి వరకు ఎంపీ కనీసం



బ్రిడ్జి వద్దకు కూడా రాలేదని మండిపడ్డారు. కేటీసీ కంపెనీ వారు జేసీబీలతో పని చేయిస్తే బీజేపీ జిల్లా అధ్యక్షుడు తాను చేయించిన పనిగా గొప్పలు చెప్పుకుని ప్రచారాలు చేసుకున్నారని ధ్వజమెత్తారు.

# ప్రాణం ఉన్నంత వరకు తన ప్రయాణం బీఆర్ఎస్‌తోనే

**- ఎమ్మెల్యే జోగురామన్న**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

ప్రాణం ఉన్నంత వరకు తన ప్రయాణం బీఆర్ఎస్ పార్టీతోనేనని, ప్రజల నుంచి వస్తున్న విశేషమైన ఆదరణను చూసి తట్టుకోలేకనే పార్టీ మారు తన్నానంటూ అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. స్థానికంగా బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. పలు వార్త చానెల్‌లలో వచ్చిన వార్త ప్రసారాలను తీవ్రంగా ఖండించారు. తాను పార్టీ మారుతున్నానని వచ్చిన వార్తల్లో ఎటువంటి నిజం లేదన్న ఆయన. విలువలతో కూడిన రాజకీయాలు చేస్తున్నామని స్పష్టం చేశారు. బీజేపీ నేతలు చేస్తున్న అసత్య ప్రచారాలకు సరైన రీతిలో సమాధానం ఇస్తామని పేర్కొన్నారు. గతంలో ప్రజల ఆకాంక్ష మేరకే టీడీపీని వదిలి ఉద్యమనేత కేసీఆర్ సారధ్యంలో టీఆర్ఎస్ పార్టీ లోకి చేరినట్లు గుర్తు చేశారు. బలమైన కారణం చేతనే ఆనాడు పార్టీ మార్చినట్లు తెలిపారు. ప్రస్తుతం తెలంగాణలో కాకుండా దేశ వ్యాప్తంగా బీఆర్ఎస్‌కు ప్రజాదరణ లభిస్తోందని, ఆది చూసి ఓర్వలేకనే బీజేపీ పార్టీ తప్పుడు ప్రచారాలకు పాల్పడుతోందని మండిపడ్డారు. కొన్ని వార్త చానల్‌లను అడ్డు పెట్టుకొని పార్టీని బద్నాం చేయాలని చూస్తు న్నారని ధ్వజ మెత్తారు. ఇటీవల జరిగిన అంబేద్కర్ జయంతి, విగ్రహావిష్కరణ వేడుకలు విజయవంతం కావడంతో బీజేపీ నేతలే కల్లోలాలు సృష్టించే ప్రయత్నాలు చేశారని, కేసు విచారణ సమ యంలో డీఎస్పీపై సైతం ఆరోపణలు చేశారని అన్నారు. తనను సంప్రదించి పూర్తి స్పష్టత వచ్చిన తర్వాతనే తన గురించి కథనాలు ప్రసారం చేయాలన్నారు. తనను, తన కుటుంబాన్ని అవమానపర్చే విధంగా ప్రసారాలు చేసిన ఓ న్యూస్ చానెల్‌పై ఇప్పటికే కేసు వేసినట్లు వెల్లడించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# రైతులకు ఇబ్బంది తలెత్తకుండా వరిధాన్యం కొనుగోలు

**-జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త



జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బంది తెలత్తకుండా ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లాలోని హాజీపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంచిర్యాల శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ఎ.ప్రేమ్ కుమార్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2022-23 యాసంగి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా మద్దతు ధర చెల్లించి కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు 2లక్షల 28వేల మెట్రిక్ టన్నుల వరిధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని, ప్రభుత్వ మద్దతు ధర గ్రేడ్-ఏ రకానికి 2వేల 60 రూపాయలు, సాధారణ రకానికి 2వేల 40 రూపాయాలుగా నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కొరకు 57 లక్షల 16వేల గన్నీ సంచులు అవసరం కాగా 18లక్షల 8వేల గన్నీ సంచులు అందుబాటులో ఉన్నాయని, గన్నీ సంచుల సరఫరాదారుల ద్వారా 20లక్షల గన్నీ సంచులు తీసుకోవడం జరిగిందని, మిగిలిన 19లక్షల 8వేల గన్నీ సంచులు సమకూర్చేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు వేసవి కాలం దృష్ట్యా త్రాగునీరు, నీడ ఇతర మౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చే రైతులు తాలు, మట్టిగడ్డలు లేకుండా నిబంధనల ప్రకారం వరిధాన్యాన్ని తరలించాలని తెలిపారు. రైతుల సౌకర్యార్థం జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ నం. 6303928682ను ఏర్పాటు చేయడం జరిగిందని, సందేహాలు, సలహా కొరకు సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్రం నిర్వహకులు, సంభంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ కానుకలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

ముధోల్, ప్రభాతవార్త :



ముధోల్ మండల కేంద్రంలో పవిత్ర రంజాన్ పండుగసందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వం ముస్లింలకు అందిస్తున్న రంజాన్ కానుకలను బుధవారం ముధోల్ నియోజకవర్గ ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఎంపిపి ఆయేషా ఖాన్, మండల నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అఫ్రోజ్‌ఖాన్, తహసిల్దార్ తుకారాం, మాజీ పిఎసిఎస్ చైర్మెన్ సురేంధర్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు మక్దుం ఖాలీద్, సర్పంచ్ రాజేంధర్, ఎంపిటిసి సభ్యుడు దేవోజి భూమేష్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపిటిసి పోతన్న యాదవ్, విశ్వంబర్, వార్డు సభ్యులు బాబన్న, నాగేష్, శాస్త్రి, మైనార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త



లక్షెట్టిపేట మండలంలోని కొత్తూరు, వెంకట్రావుపేట, దౌడేపల్లి, పాత కొమ్ముగూడెం, కొత్తకొమ్ముగూడెం, చందారం గ్రామాల్లో ఈ రోజు మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతలకు అండగా నిలుస్తుందని రైతులేవ్వరు దళారులను నమ్మి మోసపోకుండా సొసైటీ ఆధ్వర్యంలో ప్రారంభించిన రైతు కొనుగోలు కేంద్రల్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి.సి.ఎం.ఎస్ చైర్మన్ తిప్పని లింగన్న, ప్రజాప్రతినిధులు, భారస మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పలువురికి మంత్రి అల్లోల పరామర్శ

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన టీచర్ కొరిపెల్లి రామేశ్వర్‌రెడ్డి తల్లి కొరిపెల్లి శాంతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి బుధవారం వెంకటాపూర్‌లో రామేశ్వర్‌ను, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా శాంతమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాలులు అర్పించారు. శాంతమ్మ ఆత్మకు శాంతి కలగాలని అన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢసానుభూతిని తెలియజేశారు.

# పాత్రికేయుని కుటుంబానికి పరామర్శ

సారంగాపూర్, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలోని బోరిగాం గ్రామానికి చెందిన ప్రముఖ సీనియర్ ఆంధ్రప్రభ పాత్రికేయులు చిన్నోళ్ల రాజారెడ్డి తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సత్యనారాయణగౌడ్, సీనియర్ పాత్రికేయులు యాటాలమ్ చిన్నయ్య కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. వీరితోపాటు సాధురామ్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ రాజారెడ్డి, పలువురు ఉన్నారు.